
"పోస్ట్!''

పోస్ట్‌మాన్ కేక వినిపించి- చదువుతున్న పుస్తకం ప్రక్కన పడేసి వెళ్లాను.

బహుశా నేను ఎవర్నైనదీ అతడికి తెలిసే వుండాలి. నన్ను చూస్తూనే అదోలాటి ఆరాధనాభావం తొంగి చూసింది అతడి కళ్లకు.

ఒకటి కాదు ఎప్పటిలాగే చిన్న దొంతరను అందించి వెళ్లిపోయాడు. నాకిది కొత్తేమీకాదు. మామూలే...



# ది ఇన్‌సైడర్

## జొన్నకూటి మార్టిన్‌ఫిన్‌లె

కొద్దో గొప్పో పేరుపడ్డ రచయిత ఏదైనా కథ వ్రాస్తే నిజానికి తమ ప్రశంసలని, అభిమానాన్ని పత్రికా ముఖంగా తెలియజేసే పాఠకులు కొన్ని సందర్భాలలో స్పందన మరీ ఎక్కువైపోతే అది తమనెలా ప్రభావితం చేసిందీ రచయితకే నేరుగా వ్రాసి తమ హర్షాన్ని వ్యక్తపరుస్తూ వుంటారు.

నాకు అలాగే...

అభిమానుల ఉత్తర పరంపర.

ఒకోసారి ఇలాంటివే రచయితకెంతో స్ఫూర్తినిస్తాయి. అతడి బాధ్యతను మరింత పెంచుతాయి. అందుకే పాఠకులు అభిమానంతో వ్రాసే ఈ ఉత్తరాలంటే నాకూ అభిమానమే.

'అపరిణీత...'

చాలాకాలం తర్వాత ఒక మంచి కథ వ్రాయగలిగాననే తృప్తిని కలిగించింది. సాంఘిక దురాచారమైన కట్నమనే కుసంస్కారిని నిరసిస్తూ బలైపోతున్న అబలలపై సానుభూతిని కురిపిస్తూ...

దాని రెస్పాన్సే ఈ ఉత్తరాలు...

డ్రాయింగ్ రూమ్‌లోకొచ్చి కూర్చుని ఉత్తరాలు ఒక్కొక్కటి చదవసాగాను.

అవినాష్‌గారికి,

ఈమధ్య 'భూమి'లో ప్రచురితమైన మీ 'అపరిణీత' కథ చదివిన తరువాత ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. కట్నమనే అనాచారానికి అనాదిగా బలైపోతూనే వుంది స్త్రీ జాతి. సమస్య పాతదే అయినా కథ చెప్పిన విధానంలోని కొత్తదనం బాగా ఆకట్టుకుంది. ముఖ్యంగా మీ చివరి వాక్యం... హేట్సాఫ్ టు ది లాస్ట్ సెంటెన్స్...

-అనిత

గౌరవనీయులైన అవినాష్‌గారికి,

మీ కథ 'అపరిణీత' మాకన్నివిధాలా నచ్చింది. కట్నం అనే దురాచారం పేరిట మగాడు స్త్రీని ఏవిధంగా దోచుకుంటున్నాడో చాలా స్పష్టంగా చెప్పారు. మీరిటువంటి రచనలు మరిన్ని చేయాలని కోరుతూ...

వరూధిని అండ్ ఫ్రెండ్స్ సర్కిల్

అవినాష్‌జీ.

### కథ వెనుక కథ

ఎప్పుడో ముఖాముఖిలో...

రచనల్లో ఆదర్శాలు గుప్పించడం రచన నీతి కావచ్చు. తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనుకోవడం అవివేకం... అంటే...

'అంతా మీరే చెప్పేసారు' అన్నారొక రచయిత.

అసలు రచనల ద్వారా రచయిత కోరే మార్పుని తనవరకు తానైనా అంగీకరించగలడా? అనే అంతర్ ఘర్షణ మొదలైంది నాలో తర్వాతి కాలంలో.

మానసికంగా కొద్దిగా ఎదిగి కొద్దిపాటి మనస్తత్వ పరిజ్ఞానంతో...

నాకిప్పుడనిపిస్తూంది.

రచయిత కూడా అన్నిటి తర్వాత ఒక మామూలు మనిషేకదా. మానవ బలహీతనలకు అతడు కూడా అతీతుడేమీ కాదని...

రచయితగా అతడు చెప్పినది ఆచరించడం, ఆచరించకపోవడం అతని వ్యక్తిత్వం మీద ఆధారపడి వుంటుంది.

వ్యక్తిత్వపు 'విలువలే' అందుకు కొలబద్దకాని- అతడి 'రచయిత పాత్ర' కాదు.

ఆ ప్రేరణతోనే...

-జొన్నకూటి మార్టిన్ ఫిన్‌లె



కేవలం స్త్రీని మాత్రమే నెగటివ్‌గా చూపించే మీ రచనలు చదివి మీరు స్త్రీ ద్వేషులేమో అనుకున్నాను. ఇప్పుడు అపరిణీత చదివాక మీరు స్త్రీ సానుభూతిపరులు కూడా అనిపిస్తుంది. ఒక మంచి కథ చదివిన అనుభూతి మిగిల్చిన మీకు నా థాంక్స్...

-లక్ష్మి

మగాడ్ని నెగటివ్ రోల్‌లా చూపిస్తూ కట్నం ప్రధాన సమస్యగా ఈ కథ వ్రాయడం వెనక నేనెంతో నలిగిపోయాను. నేనంత అభ్యుదయ రచయితనైనా అన్నిటి తరువాత నేనూ ఒక మగాడ్నే కదా!

ఇప్పుడనిపిస్తోంది ఒకవేళ ఈ కథ వ్రాయకుండా వుండి వుంటే ఎంత మంచి రెస్పాన్స్ వి స్సయ్యేవాడినా అని.

మరో కార్డు అందుకున్నాను.

డియర్ అవినాష్‌జీ...

మీరు వ్రాసిన అపరిణీత అత్యద్భుతం. అసాధారణం అనిపించేలా సాగిన మీ కథనం నభూతో నభవిష్యతి. ఎన్నిసార్లు చదివానో నాకే తెలీదు. ఇలాంటి మంచి రచనలు మరిన్ని చేయగలరని ఆశిస్తూ...

శ్రావణి

ఈ ఉత్తరం మరోసారి చదివాను. ఎందుకో సహజంగా అనిపించలేదు. ఇదే ఉత్తరం కథ చదవని పాఠకులెవరైనా పత్రికలో చదవాల్సి వస్తే రచయిత చాలా బాగా వ్రాసి వున్నాడేమో అనిపించక మానదు. ఒకోసారి పాఠకులు తమ ఉత్తరం గొప్పగా అనిపించాలనే తపనతో వాడే పదజాలంవల్ల కథ స్వరూపమే (స్థాయి) మారిపోయి కథలోలేని గొప్పతనాన్ని ఆపాదించి పెడుతుంది రచయితకు. కథ బాగుండవచ్చు. అది వేరే విషయం పత్రికల్లో చాలావరకు ఇలాంటి ఉత్తరాలే కనిపిస్తాయి.

ప్రక్కన పడేసి మరో ఉత్తరం అందుకున్నాను.

కార్డు కాదు. కవరు. బరువుగా కూడా వుంది. ఎవరై వుంటారో ఇంత భారీ ఉత్తరం వ్రాసినవారు అనుకుంటూ ఫ్రం అడ్రెస్ దగ్గర చూసాను. హారిక అని మాత్రం వుంది.

చిత్రంగా ఈసారి ఉత్తరాలన్నీ ఆడవారినుంచే.

బహుశా! మగాడిని నెగటివ్ రోల్‌లా చూపించడంవల్ల మగ పాఠక మహాశయులకు (కథా సౌలభ్యం కోరి) మేల్ ఈగో దెబ్బతిని వుండవచ్చు.


కవరు చించాను. ఆశ్చర్యంతో నా కళ్ళు విచ్చుకున్నాయి. మడిచిపెట్టిన ఉత్తరంతోపాటుగా రెండు ఫోటోలు.


ఒకటి ఫుల్‌సైజ్, రెండవది బస్ట్ సైజ్.

ఫోటోలవేపు పరిశీలనగా చూసాను.

# కార్టూన్స్ వేయడం ఎలా? ④

★ సత్యమూర్తి సలహాలు






★ బి.వి. సత్యమూర్తి, శ్రీ సత్యసాయి డిజైనింగ్ స్టూడియోస్
11-4-661 రెడ్‌హిల్స్, హైదరాబాద్-500 004

బాపూ గీసిన బొమ్మలా ప్రతి అణువు అందంతో తొణికిసలాడుతూ సాధారణంగా కనిపిస్తున్నా... అసాధారణం అనిపించే అందం ఆమెది. ఒకదాని తరువాత ఒకటిగా మార్చి చూస్తూ చాలాసేపు అలాగే చూస్తుండిపోయాను. నా మదిలో ఏదో కలవరం రేగింది. అయితే అది కొద్దిసేపే...

ఫోటోలు పంపిన వైనం ఏమిటో అనే ఆలోచన రాగా ఆత్రంగా ఉత్తరం విప్పాను.

అవినాష్‌గారికి,

మొదటినుంచీ నేను కట్నం కోరే మగాడికి వ్యతిరేకిని. అందువల్ల ఎన్నో సంబంధాలు వస్తున్నా అన్నీ తిరగ్గొడుతున్నాను. నన్ను 'మనీ+షీ'గా' కాక నన్నొక మనిషిగా గుర్తించి ఆదరించే మగాడికోసం... కానయితే ఎలా పట్టుకోవడం...

ఆ సందర్భంలోనే మీ కథ చదవడం జరిగింది. కథ కంటే కథనం బావుంది. ముఖ్యంగా ఆ చివరి వాక్యం...

ఆడదాన్ని పశువుని చేసి పలుపుతాడు బిగించడానికి కట్నంతో ఖరీదుకట్టే ఈ మగ (నైజం) సమాజం ఎప్పటికి మారుతుందో?

అని మీరు ప్రశ్నించిన తీరు...

అది ఇచ్చిన స్ఫూర్తితోనే ఈ ఉత్తరం...

రచయితలు సహజంగా సున్నిత మనస్కులై వుంటారనీ, వారి మనసులోని భావాలకే కథా రూపం ఇస్తారనీ... ఎక్కడో చదివాను. అదే నా నమ్మకమూను. ఫోటోలు చూసే వుంటారు. ఓవర్ కాన్ఫిడెన్స్ అనుకోకపోతే...

నేను మీకు నచ్చే వుండాలి.

నేను మీకు నచ్చి... మీరు అవివాహితులై వుంటే నన్ను 'నన్ను'గా స్వీకరించే విషయంలో అభ్యంతరం వుండబోదని భావిస్తాను. మీ అభిప్రాయం తెలుపుతూ ఉత్తరం రాయగలరు.

ఒకవేళ ఇప్పటికే మీరు వివాహితులై వుంటే నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తారనే... (మీ శ్రీమతితోసహా) ఆశిస్తూ...

హారిక

ఉత్తరం చదవడం ముగించి కుర్చీలో వెనక్కి వాలాను. ఫోటోల్లోని ఆమె రూపం సజీవంగా నా ముందు నిలిచినట్లు ఊహా చిత్రం. సింప్లీ సుపర్బ్.

ఒక రచయిత కథ చదివిన స్ఫూర్తితో ఒక పాఠకురాలు ఆ కథా రచయితతో ఇలాంటి ప్రపోజల్ తేగలదని నేనే కాదు. మరెవరూ కూడా ఊహించరు. ఒక విధంగా రచయితగా ఇది నా సక్సెస్‌ని సూచిస్తుంది.

నేను అవివాహితుడిని కావడం నన్నాలోచనలో పడవేసింది.

ఆమె అందం ఒక ప్లస్ పాయింట్.

నేను అవివాహితుడిని కావడమూ ప్లస్ పాయింటే.

కానీ నా మైనస్ పాయింట్‌ని భర్తీ చేయగలిగే ఒక ప్లస్ పాయింట్ ఇక్కడ మైనస్ అవుతుంది.

అక్కడ ఆగిపోతుంది నా ఆలోచన అంతా.

చాలాసేపు మౌనంగా వుండిపోయాను 'అదే'

ఉత్పల

## సాహితీ సుగంధం



చలాపాంగందృష్టః స్పృశసి బహు ీ వేపథుమతీం
రహస్యాఖ్యాయీవ స్వనసి మృద కర్ణాంతికచరః
కరౌ వ్యాధున్వత్యాః పిబసి రతిస ర్వస్వ మధరం
వయం తత్త్వాన్వేషా న్మధుకర! ప తాస్త్వంఖలు కృతీ

-కాళిదాసు

ఈ చక్కని శ్లోకం కవికుల గురుష కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలంలోనిది.

అది తపోవనం. శకుంతల పూల చె ్కకు, తీవెలకు నీళ్ళు పోస్తున్నది. అప్పుడొక తుమ్మెద చివాలున వచ్చి శకుంతల ముఖం మీద ముసరసాగింద. ఆమె దాన్ని ఎంత తోలినా పోలేదు. అంతగా ఆమె ముఖం చుట్టూ తుమ్మెద ముసరడానికి కారణం అది ముఖం కాదు - )కసిత సితాంభోజ మనుకోవడమే. ఆ అంభోజంలో మధువున్నదనీ, దాన్ని ఆస్వాదించాలనీ దాని కోరిక. ఈ దృశ్యాన్ని పొదల చాటున నుండి దుష్య తుడు తిలకిస్తున్నాడు. తుమ్మెద అదృష్టానికి ఈర్ష్యపడుతూ ఇలా అనుకున్నాడ .

ఓ తుమ్మెద రాయడా! కంపితురాలు, చంచలనేత్ర అయిన ఈ సుందరి అధరమధువు గ్రోలడానికి మాటి మాటికి నీవు ముందుకు వెళుతున్నావు. ఆమె చెవి దగ్గరకి చేరి ఏదో రహస్యం చెప్పబోతావు. ఆమె చేతులతో నిన్ను అడ్డగించినప్పటికీ రసభరితమైన ఆమె పెదవిని చుంబించపానికే ప్రయత్నిస్తావు. నీవుధన్యుడవు. మేము తత్వాన్వేషకులమై ఇలాంటి సుఖాన్ని పోగొట్టుకొన్నాము.

శఠనాయకులకే సుఖం దక్కుతుంది. అతనికి లభించినంత సుఖం తనకు దక్కలేదని దుష్యంతుని బాధ. ఇక్కడ దుష్యంతుని పాత్రలో సౌందర్యానికీ సత్యానికీ సామంజస్యాన్ని అన్వేషించే మహా కవి కాళిదాసే మనకు కనిపిస్తాడు.

ఆలోచిస్తూ.

''ఏమిటి ఆలోచిస్తున్నావ్'' మరి కొద్ది )పటికి ఎవరో అడిగినట్టనిపించింది లీలగా.

''ఎవరదీ?'' చుట్టూ చూసాను. ఊహూ )వరూ కనిపించలేదు.

''నేను... నీ లోపలివాడిని'' నా ప్రయ ్నాన్ని గమనించినట్టు బదులు.

లోపలివాడు... ఉలిక్కిపడ్డాను. వాడంటే నా )ంతగా సదభిప్రాయంలేదు. వాడెప్పుడూ నన్ను బయ(ట)పెట్టేవాడే. అప్పుడప్పుడు ఇలా బయటపడుతూ వుంటాడు. ఏం అంటే నీ ఆల నల్లో లొసుగులున్నాయి అంటాడు.

నాలో ఒకంత కసి రేగుతుంది. నా ఆల నల్లో లొసుగులు పట్టగలిగేటంత గొప్పవాడా ఈ లోపలివాడు? ఐనా నా ఆలోచనలకు అల్టిమేట్ పవర్ ఆఫ్ అధారిటీ నేనే అయినప్పుడు వ న్యలో వీడెందుకో...?

వాడ్ని నొక్కిపట్టి వుంచడానికి విశ్వప్రయ )త్నం చేస్తాను. విఫలమవుతాను.

ప్రతిసారీ ఇదే పరిస్థితి. ఈసారి నా ఆలో )నల్లో ఎలాంటి లొసుగులూ లేకుండా చూసుకు టూ ఫెయిర్‌గా వాదనకు దిగాలనుకున్నాను. వీగిపోకు డదనే ధృడ సంకల్పంతో

''నాతో నీకేం పని?'' ముభావంగా, ము )రిగా అడిగాను.

''ఆలోచిస్తున్నావు కదా! అదిసరే కానీ ఆమె విషయం ఏమాలోచించావు?'' వ్యంగ్యం ధ ంచే గొంతుతో అడిగాడు.

''నేనింకా ఆలో'చించ'లేదు. ఆలోచిస్తూనే వున్నాను. అంతే వ్యంగ్యంగా అన్నాను. ''ఆలోచించడ )కేముంది. అభ్యుదయ రచయితవికదా' పైగా అవివాహితుడివికూడా'' హేళనేమో.

''కావచ్చు. కానీ సంఘంలో ఒక స్థాయిలో స్థిరపడాలనుకుంటున్నవాడ్ని'' అన్నాను నా ఆలోచనలు ప్రాక్టికల్ అనిపించేలా అందమైన ఫ్రేమ్‌లో బిగిస్తూ.

''అయితే.. ''

''అందుకు నా భార్య తేబోయే కట్నం ప్లస్ పాయింట్ కావాలి. రచయితగా నాకున్న ఇమేజ్ దానికి మైనస్ పాయింట్ కాకూడదు''

''చాల్చాలు మరి అపరిణీతలో నువ్వు చెప్పించేదేమిటో' అడిగాడు అదోలా నవ్వుతూ.

పాపం నేను దొరికిపోయాననుకుంటున్నాడమో?

''అది కథ...''

''కథ వేరు. జీవితం వేరూను''

''కాకపోవచ్చు. కానీ నేను వేరు. రచయితగా నేను వేరు''

''అర్థం కాలేదు''

''రచయితగా నేను ఆదర్శాలు గుప్పించడం రచన నాది. నేను వాటి ) ఆచరించాలని లేదు. రచయిత కథని గొప్పగా చెప్పగలడు. అంత మాత్రంచేత అతడంత గొప్పగానూ నిజ జీవితంలో జీవించాలని లేదు. జీవించనూలేడు. నేను రచయితను మాత్రమే. కేవలం రచయితను''

'అసహజం' అనిపించని ఈ సమాజంతో డంగైపోయినట్టున్నాడు. చాలాసేపు మరేం మాట్లాడలేదు. కాస్సేపటికి తేరుకుని...

''అయితే ఈ విషయం ఆమెకు ఉత్తరం రాసెయ్'' అన్నాడు నన్ను సపోర్ట్ చేస్తున్న ఫీలింగ్‌తో. అసలు విషయం నాకర్థం కాకపోలేదు.

''నేనంత తెలివితక్కువ దద్దమ్మని కాను''

''అంటే?''

''ఉత్తరం వ్రాసి... ఒక అభ్యుదయ రచయితగా నా 'స్థానాన్ని' ఒక పాఠకురాలి దృష్టిలో దిగజార్చుకునేంత వెర్రివాడ్ని కాదు'' నా సమాధానాలు డామినేటింగ్‌గా వుండడం...

వాడు ఈజ్ కావడం నాకు తెలుస్తూనే వుంది.

''మరేం చేయదల్చుకున్నావ్?'' అడిగాడు డిఫీటెడ్ ఫీలింగ్‌తో.

''ఏముందీ. అసలు ఈ ఉత్తరమే అందలేదనుకుంటే పోలా?'' అన్నాను ఉత్తరాన్ని వుండగా చుట్టి వేస్ట్‌బిన్‌లో విసిరేస్తూ...

ఈసారి వాడు మౌనంగా వుండిపోయాడు. బహుశా ఓటమిని అంగీకరించాడేమో... నా పెదవులపై చిర్నవ్వు విజయగర్వంతో.

అంతలో నా హృదయాంతరాళాలలో తెరలు తెరలుగా వాడి నవ్వు వినిపించింది ప్రతిధ్వనిస్తూ...

ఎందుకో... ఏమో...

నేను అయోమయంలో పడ్డాను.

ఆ తర్వాతగానీ నాకు స్ఫురించలేదు. లొసుగులేని ఆలోచనలు పంచుకోవడంవల్ల ఒకోసారి ఆత్మవంచన బయటపడగలదని...

అందుకే... అందుకే... వాడి నవ్వు...

నాలో మళ్ళీ కసి రేగింది. ఓడిపోవడంవల్ల. ★